



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 10 జూలై 2025 9 పేజీలు



# కార్పొరేట్ ముసుగులో "బాల్యం" బంది

- స్థాయికి మించి ఫీజులు
-ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం.
-తల్లిదండ్రులపై భావోద్వేగ వాణిజ్యం.



సూర్య- బాన్సువాడ.

కార్పొరేట్ స్థాయి విద్య ఒకప్పుడు ఉన్నత వర్గాల విద్యార్థులకే, కానీ నేడు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు కార్పొరేట్ స్థాయి విద్యపై మక్కువచూపుతున్నాయి. స్థాయికి మించి ఫీజులు కడుతూ ఉన్నదంతాగుల్ల చేసుకుంటున్నారు. ట్యూషన్ల పేరుతో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పాఠశాలలోనే ఉండడంతో,శారీరక శ్రమలేఖ అనారోగ్యానికి గురవుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే విద్య ముసుగులో బాల్యం బంది అయ్యింది. 2లో

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టంగా

## పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 2లో



లక్ష్యాల సాధనకు

## ప్రణాళికాబద్ధంగా కృషి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలుచేస్తూ, లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, భూసేకరణ, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, భూభారతి తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ (మిగతా 2లో)



## దళారి కల్లు కాంట్రాక్టర్లను నమ్మొద్దు..



- అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి...
- వన మహొత్సవంలో మొక్కలు నాటిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

2లో

సూర్య ఆర్మూర్ ప్రతినిధి

# క్రమశిక్షణ,పట్టుదల ఉంటేనే లక్ష్యాన్ని చేరుకోగలం

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డి, నూతనంగా చేరిన డిగ్రీ విద్యార్థులకు కోర్స్ యొక్క విద్యా అంశాలు మరియు కళాశాల వాతావరణం గురించి అవగాహన కల్పించే ఓరియంటేషన్ ప్రోగ్రాం ను బుధవారం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలను, ఆశయాల ను నెరవేర్చే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని క్రమశిక్షణ,పట్టుదల ఉంటేనే లక్ష్యాన్ని చేరుకోగలరని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య ఇండక్షన్ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలుపుతూ విద్యార్థులు




కౌశలాలు పెంపొందించుకొని, వ్యక్తిత్వ వికాసంతో పాటు విలువలతో కూడిన విద్యను అవలంబించాలని , కళాశాలలో విద్యను అభ్యసించి ఖండాంతరాలలో ఉన్నత స్థానంలో ఉన్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ప్రోగ్రాం ఇన్ఫర్మేషన్ సెషన్ లో భాగంగా వివిధ విభాగాలఅధిపతులు మరియు డీన్ లు విద్య నైపుణ్యం, లక్ష్య నిర్దేశం, స్కాలర్షిప్, ఆరోగ్యం, పరిశుభ్రత వివరిస్తూ కళాశాలలో ఉన్న ఎన్ఎస్ఎస్,ఎన్సీసీ,టీఎస్ కేసి, లైబ్రరీ,స్పోర్ట్స్,కల్చరల్, మహిళా సాధికారత తదితర విషయాల గురించి కులంకషంగా వివరించారు. హిందీ అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాసరావు సభకు స్వాగతం పలుకుగా రసాయన శాస్త్ర అధ్యాపకులు కే.శ్రీనివాస్ వందన సమర్పణ గావించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ పి. విశ్వప్రసాద్, డాక్టర్ ఏ సుధాకర్, అంకం జయప్రకాష్, డాక్టర్ దినకర్ చిన్న, ఎన్ రాములు, జి మానస, శ్రీవల్లి, ఏ. రాజేందర్, డాక్టర్ రాజ్ గంభీరావు, డాక్టర్ శారద, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సత్యం, ఎస్. కవిత, విజయ్ త బసు బేగం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు విడుదల

## - డీపీవో శ్రీనివాస్ రావు

**సూర్య- మోపాల్**




నిజామాబాద్ పంచాయతీ వర్కర్ల మూడు నెలల జీతం ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలోని (545)గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న (2730)మల్టి పర్పస్ వర్కర్లకు ఏప్రిల్ 2025 నుండి జూన్ 2025వరకు, (3) నెలలకు సంబంధించిన వేతనము విడుదల చేసినట్లు జిల్లా పంచాయితీ అధికారి డి. శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సంబంధిత గ్రామ పంచాయితీల టీజీబీ పాస్ ఖాతాలలో జమ చేసినట్లు వెల్లడించారు.ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్సులు, వెంటనే సంబంధిత మల్టిపార్పస్ వర్కర్ల వ్యక్తి గత ఖాతాలకు వేతనాలు జమ చేయాలని డీపీవో సూసించారు.

# మార్కెట్ ధరలకు అనుగుణంగా స్లాబ్ రేట్లు ఇవ్వాలి

**సూర్య పిట్లం**




మార్కెట్ ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన వర్కర్లకు స్లాబ్ రేట్లు అందచేయాలని ఏజెన్సీ నిర్వాహకులు పిట్లం తహశీల్దార్ రాజ నరేందర్ గౌడ్కు బుధవారం వినతిపత్రం అంతజేశారు. ప్రభుత్వం సరిపడా స్లాబ్ రేట్లు ఇవ్వకపోవడం వల్ల నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ వరకు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలన్నారు. లేకపోతే ఈనెల 16 నుంచి నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు.

# నాలుగు కొత్త సబ్ స్టేషన్లు మంజూరు

## - ఎస్ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా కామారెడ్డి సర్కిల్ పరిధిలో (4) కొత్త సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని, అందులో రెండు సబ్స్టేషన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని కామారెడ్డి సూపెరింటెండింగ్ ఇంజనీర్ పేర్కొన్నారు . తాడ్వాయి మండల్ చిట్యాల విలేజ్ కొత్త సబ్స్టేషన్ పనులు జరుగుతున్నాయి మహమ్మద్ నగర్ విలేజ్, నిజాంసాగర్ మండలం నందు కొత్త సబ్ స్టేషన్ పనులు జరుగుతున్నాయి. కామారెడ్డి టౌన్ నందు ఇండోర్ సబ్స్టేషన్ మంజూరు కాగా టెండర్లు జరుగుచున్నది.. మరియు బాన్సువాడ మండలం, బోర్లాం విలేజ్ సబ్ స్టేషన్ టెండర్లు జరుగుచున్నవి. డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని. సమర్థవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు . మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు . పొడవాటి ఫీడర్లు ఉండవని , ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు . ఉన్న సబ్ స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు . నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి, ఈ నూతన సబ్ స్టేషన్ లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్ స్టేషన్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు . ఇందులో %ాజాూణాూ% అనుసంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని , రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని , విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# నేడే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గురు పూర్ణిమ..!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో స్థానిక సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణిమ ను పురస్కరించుకొని గురువారం సందర్భంగా ఉదయం నుంచి సామూహిక సత్యనారాయణ పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని సాయిబాబా దేవస్థానం కమిటీ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త ముత్యపు వీరేశలింగం గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు కాకడ హారతి, అనంతరం సాయిబాబా జన్మదిన పురస్కరించుకొని దివ్య విగ్రహానికి మంగళ స్నానాలు, పంచామృతములతో అభిషేకాలు నిర్వహిస్తారని తెలిపారు గురుపౌర్ణిమ పురస్కరించుకొని సత్యనారాయణ వ్రతంలో పాల్గొనే భక్తులు సంధ్య పాత్ర, చెంబు తో హాజరుకావాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ సామూహిక సత్యనారాయణ పూజలో పాల్గొనే భక్తులు ముందుగా ఆలయ పూజారిని కలవాలని అందుకు సంబంధించిన గోత్రనామాలు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు సాయంత్రం 6 గంటలకు బాబా పాదుకల రథ యాత్ర తో ను పుర విధుల్లో ఊరేగించి ఆలయానికి చేరుకుంటారని ఎల్లారెడ్డి పురజనులు భక్తులు పాల్గొనాలని కోరారు.

# బడికి బస్సు వసతి కల్పించిన నాయకునికి అధికారులకు సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూలుకు విద్యార్థులను పంపడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే బస్ సౌకర్యం కల్పించే విధంగా అధికారులతో మాట్లాడాలని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు రామారెడ్డి మండలం గొల్లపల్లి విద్యార్థులు తల్లిదండ్రులు కోరారు వారి కోరిక మేరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి మంగళవారం బస్సును పంపడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అందరితో ఆగకుండా విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆయన ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్ సన్మానిస్తామని ఆయనను వెంటబెట్టుకొని ఆర్టీసీ డిపోకి వెళ్లి వారికి కూడా శాలువతో సన్మానించారు.ఏది ఏమైనా తమ పిల్లలను గర్గుల్ రోడ్డు వద్దకు రోజు పాఠశాల సమయానికి మోటార్ సైకిల్ పై తోలుకొచ్చి మోడల్ స్కూల్ బస్సు ఎక్కించే వాళ్ళమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినందుకు మాజీ జెడ్పిటిసి కి రుణపడి ఉంటామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు రెడ్డి మల్లేష్ కందురీ నరేష్ జె రాజేశ్వర్ జె సాయిలు గంగ మల్లయ్య %ఎ% మహేష్ బాలరాజు కె మహేష్ తదితరులున్నారు.

# టీజీ పిఈ జే ఏ సి చైర్మన్ శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన విద్యుత్ ఉద్యోగులు...!

**సూర్య ఎల్లారెడ్డి**



మంగళవారం దేశ వ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం ప్లే కార్డులతోసమ్మె నిర్వహించారు. అందులో భాగంగా ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం ఎదురుగా జెఏ సి చైర్మన్ పెద్ద పట్లోల శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్ల కార్డ్ లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ విజయ సారథి, జెఏసి చైర్మన్ పెద్ద పట్లోల శశికాంత్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 29 కార్మిక, ఉపాధి చట్టాలను ఏకీకృతం చేసి కేవలం నాలుగు (నియమావళి)లుగా కోడ్ రూపొందించి రాష్ట్రాల్లో అమలు చేయించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందనీ. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే పలు రాష్ట్రాల్లో అమల్లోకి కూడా తీసుకువచ్చిందని దీనిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అన్ని విద్యుత్ ఉద్యోగుల, కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చాయి.అందులో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, ఇంజనీర్స్ జాతీయ సమన్వయ ఐక్య కమిటీ (ఎన్సీసీఓఈఈఈ) ఏర్పాటైందని,కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెకు ఈ కమిటీ పిలుపునిచ్చింది. రాష్ట్రంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ దీనికి మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో మంగళవారం అన్ని జిల్లాల్ల తో పాటు ఎల్లారెడ్డి డివిజన్ విద్యుత్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగులు ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేశారు.

# నూతన్ ఎస్సై,ఎ ఎస్సైలను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై దీపక్ కుమార్,ఎ ఎస్సై మధుసూదన్ లను లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ దీపక్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,వాహాబ్,గుండ బాలకిషన్, సుప్పాల రాజు, బైరయ్య, రియాజ్,ఖాసిం, మొత్తిరాం లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి

## - ఎంపీ రఘువీరారెడ్డి

**సూర్య- బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతంపై పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, నల్గొండ పార్లమెంట్ సభ్యుడు రఘువీరా రెడ్డి సూచించారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాలి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు

# గుర్తు తెలియని మహిళా మృతి

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలోని రైల్వే స్టేషన్ లో నున్న రేకుల షెడ్ వద్ద గుర్తు తెలియని మహిళా (60) ఈ నెల 6న ఆపస్మారక స్థితిలోకనిపించింది. స్థానికులు ఆమెను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అదే రోజు మృతి చెందారు. మృతు రాలు నారింజ రంగు దుస్తులు ధరించి ఉందని సంబందీకులు ఎవరైనా ఉంటే ఒకటో ఠాణాలో లేదా 8712659714 నంబరును సంప్రదించాలని ఎస్ ఎచ్ వో రఘుపతి ఓ ప్రకటనలో తెలిపారు.

# సిఐటియూ ఆధ్వర్యంలో ర్యాలీ

**సూర్య,భీమ్‌గల్**

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయకుడు రమేష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా భీమ్‌గల్ లో కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేయిలు ఇవ్వాలని అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుండి ప్రధాన రహదారి వెంట అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలని, వేతనం 26,000 ఇవ్వాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చే పనిలో భాగంగా కార్మిక చట్టాలను సవరించి పోరాడి సాధించుకున్నటువంటి కుదించి హక్కులను కుదించి నాలుగు కోట్లుగా




మార్చిందని దీనివల్ల కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా చట్టాల్లో సవరణలు తేవటం సంక్షేమ పథకాల అమలులో కోతలు విధించడం, పని గంటల పెంపును నిర్ణయించటం పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్య అని దీని మూలంగా పెట్టుబడిదారులు మరింత ఆస్తులు సంపాదించుకోవటానికి అవకాశం కల్పించారని ఆయన విమర్శించారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పడుతూ ఎనిమిది గంటల పనిని 10 గంటలకు పెంచుతూ 282 జిఓ ని తీసుకురావటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని అర్థం చేస్తుందని ఆయన అన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు పియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వాల కార్మికుల శ్రమను దోచి కార్మికుల శ్రమను దోచి పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతున్నారని నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను 26 వేలకు పెంచాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఐఎఫ్టియు నాయకులు అల్తాఫ్ మాట్లాడుతూ సంఘటిత పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధించబడతాయని తెలిపారు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే దేవగంగు మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలో కార్మిక వర్గం పోరాటాల్లోకి రావడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు తన విధానాలను మార్చుకొని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శంషోద్దీన్ అంగన్వాడి యూనియన్ నాయకులు జ్యోతి, యమున, ప్రమీల, చంద్రకళ, భాగ్యలక్ష్మి మున్సిపల్ యూనియన్ నాయకులు, మహేందర్, పోషన్న , గంగవ్వ, బీడీ యూనియన్ నాయకులు అశోక్, లక్ష్మణ్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని నిరసన..కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు.

**ఆర్మూర్ సూర్య.**



కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటుకరణ చేయాలనే దురుద్దేశంతో ఉండగా దీనిని నిరసిస్తూ విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జీరాయత్ నగర్ శివారులో గల విద్యుత్ కార్యాలయం ఆవరణంలో ఉద్యోగుల పవర్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే ఉద్దేశాన్ని వెనక్కి తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి బ్యానర్ కట్టి నిరసన తెలిపారు. విద్యుత్ ప్రైవేటీకరణ చేయడం వలన ఉద్యోగుల పిల్లలకు భవిష్యత్తులో ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా రైతులకు అందించే ఉచిత విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని ఆరోపించారు. కుల వృత్తుల వారికి సైతం అందించే ఉచిత విద్యుత్ లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు అనుకూలంగా వెళితే రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగుల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యుత్ ఉద్యోగులతో పెట్టుకుంటే ఎలాంటి ప్రభుత్వాలైన నిలబడలేవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పవర్ జేఏసీ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలి

**సూర్య,భీమ్‌గల్**



రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంటాక్ట్ ఉద్యోగులకు సమాన వేతనాలు ఇవ్వాలని కాంటాక్ట్ ఏఎన్ఎం లు డిమాండ్ చేశారు. బుధవారం భీమ్‌గల్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కాంటాక్ట్ ఏఎన్ఎం లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 20 ఏండ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తాము సమాన పనిని చేస్తున్నామని అన్నారు. వేతనం తక్కువ పని ఎక్కువ ఉన్నా, తాము వెనుకడుగు వేయడం లేదన్నారు. కరోనా సమయంలో కూడ తాము ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించిన సంగతి గుర్తు చేశారు. తమ ఉద్యోగాలు రెగ్యులర్ చేస్తారని బీఆర్ఎస్, కాంగ్రెస్ గవర్నమెంట్ పాలనలో నిరాశ నే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 ఏండ్లుగా వైద్య సేవలు అందిస్తున్న మమ్మల్ని అర్హత ఆధారంగా ఎలాంటి పరీక్షలు లేకుండా, సీనియారిటీ మేరకు ఉద్యోగాలు రెగ్యులర్ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంటాక్ట్ ఏఎన్ ఎం లు విజయలక్ష్మి, గంగ జమున, హరిత, ఉమా, అనిత, శోభ, ప్రసన్న, సంపూర్ణ, శోభ, ఇంద్ర, లక్ష్మీ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**సూర్య- నవీపేట్**



అఖిలభారత విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలను మండల కేంద్రంలో గల మోడల్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ. 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఓం ప్రకాష్ బిహెల్ నేతృత్వంలో నలుగురు మంది విద్యార్థులతో ఏబీవీపీ ప్రారంభమైందని అన్నారు. నలుగురు మందితో ప్రారంభమైన సంస్థ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని, విద్యారంగా సమస్యలతో పాటు విద్యార్థులను జాతీయవాదులుగా తయారు చేయడం, దేశభక్తి నింపడం, ప్రతి విద్యార్థికి సామాజిక స్పృహను కల్పించి వారిని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తుందని తెలిపారు. ఏబీవీపీలో పనిచేసిన ఎంతోమంది దేశంలో అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం చాలా గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సందీప్, సాయి అన్వేష్, దీపక్ తో పాటు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన అర్షితకు సత్కారం

**సూర్య- నవీపేట్**



ఓడ్ కులానికి చెందిన అర్షిత నూతనంగా బీసీ – ఏ జాబితాలో గుర్తింపు పొంది బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం అభినందనీయ మని ఓడ్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పవార్ కైలాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో దశాబ్దాలుగా గుర్తింపు లేకుండా విద్య, ఉద్యోగ మరియు సామాజిక వెనుకబాటుకు గురైన సంచార ఓడ్ కులం గుర్తింపు పొంది ఐదు సంవత్సరాలు అవుతోందిని అందులో భాగంగా విద్యాభివృద్ధికి రాష్ట్ర సంఘం ప్రధాన బాధ్యతగా పిల్లలను ప్రోత్సహిస్తుందని అన్నారు. అందులో భాగంగా అర్షిత బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించడం పట్ల ఆనందంగా వ్యక్తం చేశారు. ఆమె మరింత కష్టపడి ఉన్నత స్థానానికి ఎదిగి తమ సమాజానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. త్వరలోనే పదో తరగతి, ఇంటర్ లలో మంచి మెరిట్ సాధించిన విద్యార్థులకు సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కమిటీ సభ్యులు చవాన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల నూతన ఎస్సై గా భార్గవ్ గౌడ్ ఇటీవలే పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు బుధవారం ఎస్సై భార్గవ్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దయ్య, నాయకులు, మోతే శీను, వంశి గౌడ్,కాంత్ రెడ్డి,యాదగిరి,హన్మంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఫరీద్,బాబురావు, సాయిలు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాల్కొండ బీజేపీ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ లో చేరిక

**సూర్య బాల్కొండ:**

బాల్కొండ బీజేపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు,బాల్కొండ బీజేపీ జడ్పీటీసీ కంటెస్టెంట్ కట్టెల శ్రీనివాస్ గౌడ్ మరియు ఎక్కల దేవి సురేష్ తదితరులు మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక. వేల్పూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల... ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల ,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మేకల సంత వేరే చోటికి తరలించాలి

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో ప్రతి. శనివారం నిర్వహించే మేకల సంతను వేరే చోటుకు తరలించి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మండల ప్రజా పరిషత్ అధికారి నాగనాథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాథోడ్ గోవింద నాయక్ మాట్లాడుతూ. ప్రతి శనివారం ప్రభుత్వ పాఠశాల ముందు మేకల సంతను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేకల సంతను వెంటనే వేరే చోటికి తరలించాలని కోరారు. పాఠశాల ఆవరణలో వర్ష నీటితో చిత్తడిగా మారడంతో విద్యార్థులకు ఆడుకోవడానికి స్థలం లేకుండా పోయిందని వెంటనే మైదానాన్ని బాగు చేయించి, మౌలిక వసతులు కల్పించాలని విన్నవించగా ఎంపీడీవో సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

**సూర్య,నాగిరెడ్డిపేట్,**

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 10 వేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని, కార్మికులకు నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పని భద్రత కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వివిధ డిమాండ్లతో వారు నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



# జ్ఞాపకాల పందిరిలో 1980-82 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల సందడి...!

**సూర్యఎల్లారెడ్డి 03**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోనీ స్నేహ బ్రాంకేట్ హాలును బుధవారం 1980 82 పూర్వ విద్యార్థులు విద్యార్థినులకు జ్ఞాపకాల పందిరిగా మార్చారు , ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు 1980బి82 ఇంటర్మీడియట్ బ్యాచ్ ఒక్కసారిగా చెట్టుకు ఒకరు పుట్టుకొకరుగా ఉన్నవారు ఒక్కసారిగా అందరూ జ్ఞాపకాల పందిరిలో కలుసుకోవడంలో వారి ఆనందం చెప్పరానిదిగా మారింది, కళాశాలలో కొలహాలంగా ఆనాటి బ్యాచ్ కు సంబంధించిన కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఒకరిని ఒకరు అల్లుకుపోయారు ఈ ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వారికి విద్య ను బోధించిన లెక్చరర్స్ అందరూ పాల్గొన్నారు ఇంటర్మీడియట్ చదువుకున్న 70 మంది విద్యార్థులు తమ కు విద్యను బోధించిన లెక్చరర్స్ తో గత స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు 1982 బ్యాచ్కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులను జ్ఞాపకాల పందిరిలోకి తేవడానికి అనేక రకాలుగా శ్రమించిన మిత్రులు నునుగొండ సత్యనారాయణ మూర్తి, రాజశేఖర్ చౌదరి ఇరువురు ఉపాధ్యాయ మిత్రులు ఈ సమ్మేళనానికి నడుం





బిగించి ముందుకు వచ్చారు అందుకు ,మిత్రులందరికీ అభినందనలు తెలియజేశారు అనంతరం పూర్వ విద్యార్థుల మిత్రులలో ఎంతోమంది మిత్రులు, మిత్రురాల్లు , ఆయా ప్రభుత్వ ప్రవేట్ ఉద్యోగాలు చేసి కొంతమంది రిటైర్డ్ కూడా అయ్యారు, ఇప్పుడు ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్పీగా వ్యవహరిస్తున్న ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన రంజన్ రతన్ కుమార్ మాట్లాడారు ఆయన మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల తర్వాత మిత్రులందరికీ కలుసుకోవడం ఆనందకరంగా ఉందని మిత్రులందరినీ హత్తుకుని కరచాలనాలు చేశారు అపురూపమైన ఆ రోజులెంతో అమూల్యమైనవి..40 వసంతాల వెనుక దాగిన ఆత్మీయత నేడు ఆహ్వానిస్తోందనీస్నేహపరిమళాలతో ఆనందంగా. ఉందని ఆయన అన్నారు. అనంతరం ఎస్ ఎన్ మూర్తి చౌదరి బాబు మాట్లాడుతూ పసి ప్రాయపు జీవన వాకిళ్ళలోజ్ఞాన బీజాలను నాటిన మా లెక్చరర్స్ కు అభివందనాలు తెలియజేస్తూ ఈ రోజు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు మేము కూడా వారి దారిలోనే నేటి విద్యార్థులకు అక్షర బీజాలు చల్లుతూఅక్షరాల ఆలింగనం తోనిత్యం ప్రకాశించే జ్యోతులను తయారు చేస్తామని వారన్నారు. వారు మాట్లాడుతూమనసు పొరల్లో దాగిన ఆ




పాత మధురజ్ఞాపకాలను తడిమి చూస్తే.. అవపోసన పట్టిఆ సారాన్ని మా జీవితాల్లోకి ఒంపి..ఆదాయ వ్యయాలనే కాదుఅత్యుత్తమంగా జీవించాలనే ఆత్మస్థైర్యాన్నిచ్చినగురువులు వహీద్ . జనార్ధన్ సత్యనారాయణ రాములు సార్ లకు చేతులెత్తి నమస్కరిస్తున్నామని అన్నారు అనంతరం ఉపాధ్యాయులు (లెక్చరర్స్), నునుగొండ ఆంజనేయులు, రామ్ చందర్, లు వట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి మా దగ్గర విద్యను అభ్యసించిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉండడం మాకెంతో గర్వకారణం అనిబ్రతుకును సన్మార్గంలో పయనింప చేయుటకుసమాజాన్ని పరిచయం చేస్తూ..హక్కులను,బాధ్యతలను నేర్పుగా చెప్పిచెక్కు చెదరని దరహాసాన్ని నేటికీ పదిలపరుచుకున్న మీకూ అభినందనలు అని అన్నారు అనంతరం విద్యార్థులు తమకు విద్యను అందించిన గురువులకు శాలువాలతో సన్మానించి పూలబోకే ను అందించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులకు వారికి విద్యను అందించిన గురువులకు శాలువాతో సత్కరించి పూల బోకెను అందజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు నాగేందర్ రెడ్డి, రాజశేఖర్ చౌదరి, ఎస్ ఎన్ మూర్తి, అనీష్ ఫాతిమా, ఉష, తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**- కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్**

**సూర్యలింగంపేట్**




ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ ప్రతిపక్షాల తీరుపై మండి పడ్డారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ పెద్దడ్ల నర్సింలు కు సంబంధించిన ఇంటికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.ప్రతిపక్షాలకు చెందిన నాయకులు ఇల్లు కూల్చివేతపై మొసలి కన్నీరు కారుస్తున్నారని తెలిపారు.కూల్చి వెతపై తమ పార్టీకి,ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదన్నారు.ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుర గోవింద్ ఉన్నారు.

## మాదక ద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సు.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాలపై బుధవారం స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మద్యం ,గుడుంబా, గంజాయి, డ్రగ్స్ కు విద్యార్థులు అలవాటు పడోద్దొని, వాటికి దూరంగా ఉండాలని కోరారు. వాటిని వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు.ఇలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉన్నత లక్ష్యాలతో చదువుతూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా అలాంటి వారిపైన చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, లెక్చరర్లు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజ్ వీల్స్ నడుపొద్దని తీర్మానం

**సూర్యభీమ్గల్**

ప్రభుత్వం కోట్లు వెచ్చించి నిర్మాణం చేస్తున్న రోడ్ల పై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు నడపవద్దని పిప్రి వీడీసీ తీర్మానం చేసింది. ప్రభుత్వం ప్రజల సౌకర్యం కొరకు డబ్బులు వెచ్చించి నిర్మాణం చేస్తున్న రోడ్ల పై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు తిప్పుతున్నారు. ట్రాక్టర్లు తిప్పడం ద్వారా దీర్ఘకాలం మన్నికగా ఉండాల్సిన రోడ్లు అనతి కాలంలోనే చెడి పోతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని భీంగల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన వీడీసీ అధ్యక్షులు గుర్జికింది రంజిత్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు తిప్పవద్దని తీర్మానం చేశారు. ఎవరైనా కమిటీ తీర్మానం కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఏది ఏమైనా వీడీసీ తీర్మానం పిప్రి తండా నుండి శు క్రవారం దేవి ఆలయం మీదుగా రామన్న లొద్ది వరకు నూతనంగా నిర్మించిన రోడ్డును రక్షించేందుకు ఉపయోగం అవుతుందని అంటున్నారు.

## వన మహోత్సవం కార్యక్రమం..

**సూర్యభీమ్గల్**



వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా నాటుతున్న మొక్కలను సంరక్షించాలని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ అన్నారు. బుధవారం పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ వద్ద వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రొడ్డుకు ఇరు వైపులా మొక్కలు నాటారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళ సంఘాల వారు, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. పర్యవరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలని అన్నారు. చెట్ల ప్రాముఖ్యత ను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, నాయకులు కన్నె సురేందర్, నాగేంద్ర బాబు, కత్రాజీ శ్యామ్, అనిల్, సాయిబాబా, సుంకరి సురేష్, మున్సిపల్ మేనేజర్ నరేందర్, అధికారులు సంతోష్, దేవేందర్, రాజేశ్వర్, నవీన్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక రైతాంగా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి.

**- సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కిషన్ పిలుపు**

**సూర్య మోర్తాడ్**

కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి రాగానే కార్మిక రైతాంగా వ్యతిరేక చట్టాలను తీసుకోచ్చినందున, రైతులకు ఉరితాడు గా మారిందని, సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు జి. కిషన్ అన్నారు. ముందుగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట సార్వత్రిక సమ్మెలో భాగంగా అర గంట సేపు ధర్నా నిర్వహించారు. పాత బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడారు. కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మారుస్తూ, నాలుగు లేబర్ కొడ్స్ తీసుకోచ్చి కార్మికుల ను కట్టుబానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల కారణంగా దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె కొనసాగుతున్నాదన్నారు. ఈ సమ్మె కార్యక్రమం లో అసంఘటిత రంగంలో పని చేసే హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని, నిరసనలు వ్యక్తం చేయాలని కిషన్ పిలుపునిచ్చారు. ఇప్పటికి 10 గంటలు పని చేయాలనీ జీవో తీసుకురావడం చూస్తుంటే కార్మికుల్ని బానిసలను చేయడమేనన్నారు. చికాగో దేశంలో అమరవీరుల రక్తతర్పణం తోని సాధించుకున్న 8 గంటల పనిదినాలను రద్దు చేస్తూ, 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం చాలా దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికుల స్థితిగతులను ఆలోచించి అమలు చేస్తున్న జీవోను రద్దుచేసి ఎనిమిది గంటల పని దినాలను అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకురాలు సత్యక్క, మండల నాయకులు దశరథ్, మజీద్, చిన్నక్క, గంగు, నాగమణి, రాజేశ్వర్, దుర్గయ్య, సువర్ణ, రవి, రాజు, గజానంద్, బాజన్న, తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పాఠశాల టాపర్లకు పదివేల రూపాయల బహుమతి అందజేసిన1980 -82 పూర్వ విద్యార్థులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి డివిజన్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1980–82 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు తమ పాఠశాల పట్ల మమకారం చాటుతూ ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. విద్యార్థుల అక్కరను గుర్తించి, విద్య ప్రోత్సాహక కార్యక్రమంగా వారికి నిత్యజీవితానికి ఉపయోగపడే సహాయం అందించారు. ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షల్లో మెరుగైన ప్రతిభకనబరిచిన విద్యార్థులు గుండ్ల మహాలక్ష్మి (బైపీసీ) 915 మార్కులతో ఫస్ట్ ర్యాంక్, పవార్ నందిని (సీఈసీ) 842 మార్కులతో సెకండ్ ర్యాంక్ సాధించగా, ఇద్దరికి .10,000/- నగదు బహుమతి, కంప్రిహెటివ్ బుక్స్ అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా, పవార్ నందిని గతంలో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ లో 10 వ తరగతిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు 25000 నగదు బహుమతి మా తరపున అందిస్తాం. అని అన్నారు విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకెళ్లాలి సూచించారు విద్యార్థుల మానసిక వికాసానికి ప్రత్యేకంగా కౌశిక్ స్టేజ్ ఏర్పాటు చేసి అందులో నిపుణుడిని నియమించనున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమానికి హాజరైన ఇంటెలిజెన్స్ ఎస్పి రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదు నేను ఇంటర్ చదివే రోజుల్లో ఎస్సై కావాలని లక్ష్యాన్ని పెట్టుకున్నాను అదే దిశగా కృషిచేసి ఎస్సైగా సెలెక్ట్ అయిన తర్వాత అంచెలంచేలుగా ఎదిగి ఇప్పుడు ఇంటిలిజెన్స్ విభాగంలో ఎస్పీగా పని చేస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నునుగొండ ఆంజనేయులు, రామ్ చందర్ లు పూర్వ విద్యార్థుల మిత్రులు ఎస్ ఎన్ మూర్తి, రాజశేఖర్ చౌదరి, పప్పు రవీందర్ అనీష్ ఫాతిమా నాగేందర్ రెడ్డి ఉష తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మోతెలో మహిళా శక్తి సంబరాలు

**సూర్య,లింగంపే**

లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో బుదువారం మహిళా శక్తి సంబరాలు,వన మహోత్సవ కార్యక్రమాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.వన మహోత్సవంలో భాగంగా మహిళా సంఘ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ ఏలేటి రాంరెడ్డి,ఎంపీవో మలహరి,ఆర్ఐ కిరణ్ ల చేతులమీదుగా పూల మొక్కలు,హెూం స్టెడ్ పండ్లు పంపిణీ చేశామని ఏపియం శ్రీనివాస్ తెలిపారు.అనంతరం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న వడ్డీ లేని రుణాలు,స్త్రీనిధి రుణాలు,ఆర్టీసీ ఉచిత బస్ ప్రయాణాలు,పెట్రోల్ బంకు,కొనుగోలు కేంద్రాలు, సోలార్ ప్లాంట్స్,బీమా,ప్రమాద బీమా, ఎంటర్ప్రైజెస్ క్యాంటీన్ వివరాలను మహిళా సంఘాలకు వివరించడం జరిగిందన్నారు.స్వచ్ఛ సర్వేక్ష సర్వే యాప్ సమాచారం ఫీడ్ బ్యాక్ ఎంట్రి చేయడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామ స్వరాజ్యం సంస్థ ద్వారా 20 మంది సంఘ సభ్యులకు సబ్సిడీ



రూపంలో 20 వేల రూపాయల విలువగల 20 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల సమైక్య అధ్యక్షురాలు సులోచన,మహిళలు పాల్గొన్నారు.

## బెల్లాల్‌లో ఉత్సాహంగా ప్రారంభమైన వన మహోత్సవం

**సూర్య బోధన్**



బోధన్ బెల్లాల్‌లో నిర్వహించిన వన మాహెూత్సవం గొప్ప ఉత్సాహంతో ప్రారంభమైంది. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, అధికారులతో కలసి చెట్లు నాటారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు, కాంగ్రెస్ నాయకులు భాగస్వామ్యాన్ని చాటుకున్నారు. అష్ట గంగాధర్ కళా బృందం చెట్ల పెంపకంపై గీతాలు ఆలపించారు, మొక్కలు నాటడం ద్వారా ప్రతి ఒక్కరూ పచ్చ నిర్వహణలో కృషి చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపిచ్చారు. పిడిఎస్ బియ్యం అమ్ముకుంటే రేషన్ కార్డ్ క్యాన్సల్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హాందన్, గ్రంధాలయ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీసీసీ డెలిగేట్ గంగా శంకర్, కాంగ్రెస్ నాయకులు శరత్ రెడ్డి, వంసంత్, విష్ణు, అది నారాయణ, అల్లే జనార్ధన్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో భాగంగా బోధన్‌లో ర్యాలీ...

**సూర్య బోధన్**



కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఈపీఎఫ్ కార్మికులకు ఇచ్చే పెన్షన్ 9 వేలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ కార్మికులకు అందరికీ పర్మినెంట్ చేయాలని, మోడీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలని, అధిక ధరలను నియంత్రించాలని తదితర డిమాండ్ల సాధనకై దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా బోధన్ పట్టణంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ, బహిరంగ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర నాయకులు బి.మల్లేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జే. శంకర్ గౌడ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పి. వరదయ్య, జిల్లా నాయకులు చక్రపాణి, ఐఎఫ్టియు నాయకులు డి. పోశెట్టి, ఎస్బిఐ నాయకుడు బి నాగరాజు వీరితోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుస్తకాలు చదివి విజ్ఞానం పెంచుకోవాలి...

**సూర్య బోధన్**



నిజామాబాదు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి బుధవారం బోధన్ శాఖా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న విభాగాలు పరిశీలించారు, పాఠకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకున్న తీరును గమనించారు. త్వరలో ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నందున పుస్తక పఠనానికి, గ్రంథాలయాలకు ప్రాధాన్యత పెరిగి పాఠకుల సంఖ్య పెరుగుతుందన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులే కాక ప్రజలు కూడా గ్రంథాలయాల్లో సభ్యత్వం తీసుకుని పుస్తకాలు ఇంటికి తీసుకెళ్లి చదివే అవకాశం ఉన్నందున సభ్యులుగా చేరి పుస్తకాలు చదివే అలవాటు చేసుకుని విజ్ఞానం పెంచుకోవాలన్నారు, గ్రంథాలయ సిబ్బంది కూడా గ్రంథాలయాల్లో సభ్యులను పెంచి గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లను పంపిణీ చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజు క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన ఏడు కుట్టు మిషన్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణ మహిళలను కోటి మందిని కోటీశ్వర్లు గా చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. మహిళ సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించి, సోలార్ ప్లాంట్లను ఇన్స్టాల్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వంకే అద్దెకు ఇవ్వాలని చేశారు, దీని ద్వారా మహిళలకి ప్రభుత్వం అద్దే చెల్లిస్తుందని అన్నారు. మహిళలకు మంచి వ్యాపారమని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి తహసిల్దార్, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, జక్రాన్ పల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, క్రిస్టియన్ మైనార్టీ శాఖ అధికారులు, లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన ఎస్సై కు సన్మానం

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల నూతన ఎస్సై గా భార్గవ్ గౌడ్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ( గోపాల్ పేట్ - మెదక్ ) రూట్ ఫ్రెండ్స్ ఆటో యూనియన్ బిఎంఎస్ నాయకులు ఎస్సై భార్గవ్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఆటో యూనియన్ బిఎంఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్సై ను సన్మానించిన నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు.

**సూర్య, నాగిరెడ్డిపేట్**




నాగిరెడ్డిపేట్ మండల నూతన ఎస్సై గా భార్గవ్ గౌడ్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బాయంమొల్లా సాయగౌడ్, ఎస్సై భార్గవ్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేయాలి అన్నారు.



## కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి, తనిఖీ చేసిన ఆర్మూర్ ఏసీపీ

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆర్మూర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర రెడ్డి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ స్టేషన్ సిబ్బందితో పరేడ్ నిర్వహించి.అనంతరం స్టేషన్‌లో ఉన్న రికార్డులు,కేసు డైరీలు, నిత్య కార్యకలాపాల నమోదులు తదితరాలను పరిశీలించారు.నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలపై వివరణాత్మకంగా సిబ్బందికి సూచనలు మరియు మార్గదర్శకాలు,ఆదేశించారు.శ్రద్ధతో విధులను నిర్వహించాలని,ప్రజలతో సౌమ్యంగా, ప్రేమగా పూర్వకంగా వ్యవహరించాలని ప్రతి గ్రామాలలో నిఘా పెంచి ముఖ్యంగా చుట్టూ పక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న యువకులు,విద్యార్థులను నారకోటిక్స్ బారిన పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నేరాల నివారణకు కృషి చేయాలని ఏసీపీ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భీంగల్ సిఐ పొన్నం సత్యనారాయణ కమ్మర్ పల్లి ఎస్ఐ జి.అనిల్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్‌కి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**సూర్య నిజాంసాగర్**

ఉమ్మడి నిజాంసాగర్ మండలంలోని గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుగుతున్నాయి.ఈ ఈ సంబరాల్లో భాగంగా గ్రామాల్లోని డ్వాక్రా సంఘాల మహిళలకు సంబరాల గురించి గ్రామ సంఘాల అధ్యక్షులు వివరిస్తున్నారు. వర్షాకాలంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామ కొనుగోలు కేంద్రం మొదటి స్థానంలో నిలిచింది. ఏడు లక్షల రూపాయలు కమీషన్ కోమలంచ గ్రామ సంఘానికి వచ్చింది. గ్రామ సంఘం అధ్యక్షురాలు విజయ, కార్యదర్శి భారతి లకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విఓఏలు జనాభాయి, ఈశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, ఏఎన్ఎం ప్రభ, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.




## నిజాంసాగర్ ఉద్యోగ భద్రత కల్పించాలి

**సూర్య నిజాంసాగర్**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండుతున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండలంలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులు తహసీల్దార్ బిక్షపతి,మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి లకు వినతి పత్రాలు సమర్పించారు. బుధవారం దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మె పిలుపుమేరకు నిజాంసాగర్ మండలంలోని మధ్యాహ్నం భోజనం ఏజెన్సీల నిర్వాహకులు తహసీల్దార్, ఎంఈఓ లకు వినతి పత్రాలు ఇచ్చారు. గత ఆరు నెలలుగా తమకు మధ్యాహ్న భోజన బిల్లులు రావడంలేదని , విద్యార్థులకు అందించే గుడ్డును ప్రభుత్వమే అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం అధ్యక్షురాలు మల్లమ్మ, సంగీత, రమేష్, భాగయ్య, సాయన్న, హనుమండ్లు, వెంకట్రాములు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### ఎం.ఎల్.హెచ్.పి. లకు ఉద్యోగ భద్రత కల్పించి,

# 44 వేల వేతనం వెంటనే ప్రభుత్వం ఇవ్వాలి

**- ఏఐటీయూసీ లో చేరిన ఎం.ఎల్. హెచ్.పి. ఉద్యోగులు..**

**- ఎన్. హెచ్. ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నేషనల్ హెల్త్ మిషన్ లో గత మూడు సంవత్సరాల నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థాయిలో ప్రజా నీకానికి వైద్య సేవలు అందిస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎం.ఎల్. హెచ్ .పి.)లకు రూ. 44 వేల వేతనం తోపాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ సెక్రెటరీ దశరత్ పాల్గొని మాట్లాడారు.. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ఉద్యోగులందరికీ సమాన పని సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. మంగళవారం రోజున మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ కామారెడ్డి లో సమావేశం ఎస్. ఆర్.వి కాలేజీలో సందీప్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు అమలు చేయకుండా అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచటం అన్యాయమని ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. బి.ఎస్సీ. నర్సింగ్ విద్యార్హతతో, డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చేయబడినటువంటి ఎం.ఎల్ హెచ్. పి ఉద్యోగులకు కనీస వేతనం రూ.44 వేలు ఇవ్వవలసి ఉండగా కేవలం 29 వేల 900 జీతం మాత్రమే చెల్లిస్తూ అధిక పనిభారాన్ని వారి పై మోపుతూ అన్ని స్థాయిలో పనులు వారితో చేయించుకోవడం అన్యాయమన్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఏఐటియూసి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుం దని తెలియజేశారు. ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న మాదిరి మన రాష్ట్రంలో కూడా ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రతి సంవత్సరం 5 శాతం పర్ఫార్మెన్స్ బేసిడ్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కామారెడ్డి ఎమ్.ఎల్.హెచ్.పి ముఖ్య సలహాదారులుగా సుమన్ ,గౌరవ అధ్యక్షులు దశరథ, జిల్లా అధ్యక్షులుగా ఎం.శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ తానాజీ, వైస్ ప్రెసిడెంట్ అపర్ణ, జనరల్ సెక్రెటరీ బి. రమ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సందీప్, ట్రెజరర్ సాగర్, కామారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా సచిన్ ,వినయ్, స్వప్న ,రాకేష్, సుష్మ వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎమ్.ఎల్.హెచ్.పి.లు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో మొక్కలు నాటిన చైర్మన్

**సూర్య మాక్లూర్**

మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అవరణలో వన మహోత్సవంలో భాగంగా ఛైర్మెన్ బురోల్ల అశోక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,విండో వైస్ చైర్మన్ గుండారం శేఖర్ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు,కార్యదర్శి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.




## బాలసదనమును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- వసతుల పట్ల పిల్లలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సన్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాలసదనంను కలెక్టర్ ఆశిస్ స%శీ%గ్వాన్ బాల సదన్ సందర్శించడం జరిగింది. బాలసదనంలో ఉన్న వసతులు మరియు సౌకర్యాల గురించి ఆరా తీశారు. పిల్లలతో మాట్లాడి సౌకర్యాలు కనుక్కున్నారు... అందరూ మంచిగా చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. అదేవిధంగా డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి వర్షాకాలం దృష్ట్యా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. దాతలు ఎవరైనా వారి పుట్టినరోజులకు, పండగలకు లేదా ముఖ్యమైన రోజులలో బాలసదనంకు వచ్చే పిల్లలతో సమయం గడపాలని కోరారు. కొత్త భవనం యొక్క కన్స్ట్రక్షన్ గురించి కాంట్రాక్టర్ తో మరియు పిఆర్ డిపార్ట్మెంట్ వారితో ఆరా తీశారు. త్వరగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంప్లీట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, దయానంద్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి సుపరిండెంట్ సంగమేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో యువకుడు ఆత్మహత్యయత్నం.

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఒక పోలీస్ స్టేషన్ లో యువకుడు పినాయిల్ తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. ఈ సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. నగరంలో నాగారం ప్రాంతానికి చెందిన మమ్మద్ జీషన్ ను స్థానిక ఆరవ టౌన్ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న కేసులో సారంగపూర్ లో అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రిమాండ్ కు తరలించేందుకు సిద్ధం అవుతుంటే పోలీస్ స్టేషన్ లోని బాత్ రూములో ఉన్న ఫినయిల్ తాగడంతో అతడిని ఎల్లమ్మ గుట్ట లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం చేయించి కోలుకోవడంతో డీఛార్జ్ చేసినట్లు తెలిసింది. జీషాన్ ను మూడు రోజుల క్రితం అదుపులోకి తీసుకుని విచారణ, రిమాండ్, వ్యవహారంలో వేధింపులు కారణమని భాధితుడుతండ్రి అయూబ్ ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో పోలీసుల కస్టడీ లో ఉన్న యువకుడు మార్చ్ 11న చని పోయిన విషయం మరువక ముందే మరో యువకుడి ఆత్మహత్యయత్నం చేయడం కలకలం రేపుతుంది.

## దాడి చేసిన ఒకరిపై కేసు నమోదు..

**సూర్య- నవీపేట్:**

మండల కేంద్రంలో అకారణంగా ఒకరిపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నవీపేట్ కు చెందిన షేక్ సదక్ అలీ (20) అదే గ్రామానికి చెందిన బెల్లి నరేష్ దగ్గర మేకలు మేపడానికి కూలీగా పనిచేస్తున్నాడు. మంగళవారం బెల్లి నరేష్ కుటుంబ సభ్యులు అభంగపట్నం దర్గా వద్ద వనభోజనాలకు వెళ్లగా వారితోపాటు సదక్ అలీ వెళ్లాడు. భోజనాలు చేస్తుండగా బెల్లి రాకేష్ నీళ్లు ఇవ్వమని సదక్ ఆలీ నీ అడగగా నీళ్లు ఇవ్వకపోవడంతో అకారణంగా బూతులు తిడుతూ తన చేతిలో ఉన్న బీరు సీసాతో సదక్ అలీ పై దాడి చేయగా నుదుటిపై తగిలి రక్తస్రావం అయిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## పర్యావరణం కాపాడడంలో అందరు భాగస్వాములు కావాలి

**- డిఎల్పిఓ సురేందర్**

**సూర్య,లింగంపేట్**

పర్యావరణం కాపాడడంలో అందరు భాగస్వాములు కావాలని పంచాయతీ డివిజనల్ అధికారి సురేందర్ అన్నారు. ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామాన్ని సందర్శించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులతో మాట్లాడుతూ చదువులో ముందుండాలని చదివే విద్యార్థులకు వెలుగన్నారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు పెట్టేలా తల్లి,దండ్రులకు అవగాహన కల్పించాలి అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇంటి నిర్మాణంలో వేగం పెంచాలని లబ్ధిదారులకు తెలిపారు. పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఆదాయ వ్యయాల రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు ఎప్పటి కప్పుడు చేపట్టాలని కార్యదర్శికి సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి అశ్వక్,ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు మర్రి వెంకటేశం,ఉపాధ్యాయులు,గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## మార్కెట్ ధరలకు అనుగుణంగా స్లాబ్ రేట్లు ఇవ్వాలి

**సూర్య పిట్లం**

మార్కెట్ ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన వర్కర్లకు స్లాబ్ రేట్లు అందచేయాలని ఏజెన్సీ నిర్వాహకులు పిట్లం తహశీల్దార్ రాజ నరేందర్ గౌడ్కు బుధవారం వినతిపత్రం అంతజేశారు. ప్రభుత్వం సరిపడా స్లాబ్ రేట్లు ఇవ్వకపోవడం వల్ల నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ వరకు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలన్నారు. లేకపోతే ఈనెల 16 నుంచి నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు విడుదల

**- డీపీవో శ్రీనివాస్ రావు**

**సూర్య- మోపాల్**

నిజామాబాద్ పంచాయతీ వర్కర్ల మూడు నెలల జీతం ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలోని (545)గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న (2730)మల్టి పర్పస్ వర్కర్లకు ఏప్రిల్ 2025 నుండి జూన్ 2025వరకు, (3) నెలలకు సంబంధించిన వేతనము విడుదల చేసినట్లు జిల్లా పంచాయితీ అధికారి డి. శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సంబంధిత గ్రామ పంచాయితీల టీజీబీ పాస్ ఖాతాలలో జమ చేసినట్లు వెల్లడించారు. ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, వెంటనే సంబంధిత మల్టిపార్పస్ వర్కర్ల వ్యక్తి గత ఖాతాలకు వేతనాలు జమ చేయాలని డీపీవో సూసించారు.

## నూతన్ ఎస్సై,ఎ ఎస్సైలను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై దీపక్ కుమార్,ఎ ఎస్సై మధుసూదన్ లను లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దీపక్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,వాహాబ్,గుండ బాలకిషన్, సుప్పాల రాజు, బైరయ్య, రియాజ్,ఖాసిం, మొత్తిరాం లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి

**- ఎంపీ రఘువీరారెడ్డి**

**సూర్య- బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతంపై పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, నల్గొండ పార్లమెంట్ సభ్యుడు రఘువీరా రెడ్డి సూచించారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాలి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు

# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**- కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి -మోడీ ప్రభుత్వానికి కార్మిక సంఘాల జేపీసీ డిమాండ్**

**-సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ సభ నిర్వహించిన కార్మిక సంఘాలు**

**సూర్య ఇందూర్**

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నివసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈరోజు కార్మిక సంఘాల జిల్లా జేపీసీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి, ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ లు అధ్యక్షత వహించారు.

లిఈ సార్వత్రిక సమ్మెకు వక్తలుగా వచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓమయ్య, సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరు రాములు టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జి.భూమయ్య లు మాట్లాడుతూ...లి

ఈరోజు సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మందికి పైగా కార్మికులు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ సమ్మె విజయం మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేసిందన్నారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని, కేంద్ర




ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ఓట్లు సీట్లు దండుకుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ, ప్రజాస్వామ్యవాదులను నిర్బంధిస్తున్నదన్నారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మికులకు విప్లవజేజేలు తెలియజేశారు. ఈ సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట్రాములు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్యలు సంఘీ భావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎం.వెం కన్న, రాజేశ్వర్, కిషన్, కిరణ్, రవి, శివకుమార్, స్వర్ణ, రేణుక, రాములు, దేవేందర్, సంధ్యారాణి, కవిత, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, మోహన్, సుకన్య, వాణి, స్వరూప, అక్షయ్, పరశురాం, గోవర్ధన్, వసంత, సుకన్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుంది

**- ఏపి ఎం రాజిరెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మహిళా అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఏపీఎం రాజిరెడ్డి అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి లో మహిళ సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందన్నారు. సంఘాలలో లేని మహిళలను గుర్తించి సంఘాలలో చేర్చాలన్నారు. మహిళా శక్తి కార్యక్ర మం కింద మహిళా సంఘ సభ్యులచే పాఠశాల విద్యార్థుల దుస్తులను కుట్టించడం జరుగుతుం దని, గేదెలు, మదర్ యూనిట్స్, పెరటి కోళ్ల పెంపకం, పాల ఉత్పత్తుల కేంద్రాలు , మహిళా శక్తి క్యాంటీన్లు, సోలా ప్లాంట్ లాంటివి నిర్వహిస్తున్నా మన్నారు. శ్రీనిధి ద్వారా ప్రభుత్వ అందిస్తున్న లోన్ బీమాలో మరణించిన సభ్యులకు 63,348 రూపాయల బీమా అందించడం జరుగుతుందన్నారు. 2025 26 లో ఇందిరా అమ్మాయిల శక్తి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం లో కోస్తా ఎస్ ఎస్ జి ఎస్ వృద్ధుల సంఘం ఏర్పాట్లు, కిషోర్ బాలికల సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి లోన్లపై, బకా యి పడిన సంఘాలు, వికలాంగుల సంఘాలు, ఎన్ పి ఏ, డైరీ ఫార్మ్, ఎంటర్ప్రైజెస్, వి ఎల్ ఆర్ సంఘంలో అభివృద్ధి కార్యక్రమాలు మొదలగు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమ ంలో సిసి అబ్బ లింగం, ఏ ఎన్ ఎం రుక్మిణి, వివో ఏలు గంగమణి, సునీత, వివో అధ్యక్షురాళ్లు అనురాధ, లలిత, స్వరూప, లతలతోపాటు మహిళా సంఘ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై కసరత్తు

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గాంధీభవన్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి అజ్మత్ ఉళ్ళా హుసేన్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి PCC ఉపాధ్యక్షులు బండి రమేష్ పిసిసి ప్రధాకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ అబ్సిర్వర్ వేణుగోపాల్ యాదవ్ యాదయ్య గార్లతో సమావేశం అయ్యారు మండల పార్టీ కమిటీ ల గురించి విస్తృతంగా చర్చించారు. అనంతరం జిల్లా కమిటీ మండల కమిటీల బాధ్యుల గురించి స్థానిక నాయకులు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తొ సమావేశమైన అనంతరం తుది జాబితా సిద్ధమవుతుందని ఆయన తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీఎం గంగాధర్ హాజరై ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘం లోని సభ్యులను కోటి మంది మహిళలను కోటేశ్వరుడు చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, మహిళా సంఘం సభ్యులు లేని వారిని తోటి మహిళా సంఘం సభ్యులు కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు, గతంలో వినుతున్న కార్యక్రమం చేపట్టడం జరిగింది బొట్టు పెట్టు మహిళా సంఘం లో చేరు కార్యక్రమం ద్వారా కొత్తగా సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ప్రతి మహిళా సంఘానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘాలని అభివృద్ధి చేసుకో వాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ద్వారా అనేక ప్రభుత్వ కార్యక్రమా లను చేపట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ స్కూల్ యూనిఫామ్స్ కుట్టించే బాధ్యతను అప్పగించిందని భవిష్యత్తులో అన్ని ప్రైవేట్ సంస్థలకు డ్రెస్సులను సంబంధించి మహిళా సంఘాలకు అప్పగించి అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో సీసీ విజయలక్ష్మి, సరళ, సిఏలు, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కట్టడాలను వేగవంతం చేయాలి

**-ఇందిరమ్మ కమిటీ మెంబర్ అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్**

**సూర్య బిబిపేట్**



ఇందిరమ్మ ఇండ్ల కట్టడాలను వేగవంతం చేయాలని బిబిపేట మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు గ్రా మ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాకేష్ రెడ్డితో కలిసి నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిశారు. ప్రతి సోమవారం బిల్లులను చెల్లిస్తుందని కావున ఇండ్ల నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు రోడ్డ రాజు, లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాము ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఎస్సై కి ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో మంచి పేరు సంపాదించుకోవాలని, మునుముందు ఎలాంటి సహాయ సహకారాలైన మా వంతుగా అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని ఎస్సై కి నాయకులు హామీ ఇచ్చారు. ప్రజల క్షేమం కోసం పాటుపడే ప్రతి పోలీస్ అధికారికి వెన్నంటూ ఉంటూ, కలిసిమెలిసి ఉండే వ్యక్తిత్వాలే ఈ ప్రాంత ప్రజల మనస్తత్వం అని నాయకులు ఎస్సై దృష్టికి తెచ్చారు. అనంతరం ఎస్సై రాములు ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజల సహాయ సహకారాలు ఉన్నంతకాలం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత గానే మెదులుతూ, సాధ్యమైనంతవరకు ప్రజలకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ గిర్మాజీ గోపి, పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్, చొక్కాయి గంగారెడ్డి, జక్కం అశోక్, భూపతి, కడపటి రాజేశ్వర్, గిర్మాజీ గంగాధర్, గుర్రం అశోక్, జక్కం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ పేడ్ మా కే నామ్


**సూర్య బాల్కొండ**



జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ ఆవరణలో ఏక్ పేడ్ మా కే నామ్' ఘనంగా నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలి.. ఆ మొక్కను అమ్మను చూసుకున్నట్టు జాగ్రత్తగా చూసుకోవాలనీ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన హిందీలో 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే పేరు పెట్టారు. ప్రతి ఒక్క ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క విద్యార్థి ఒక తల్లులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు "నేను మా అమ్మ పేరుతో మొక్క నాటాను. ప్రతి ఒక్కరూ తమ తల్లులను గౌరవించేలా ఒక మొక్కను రక్షణ కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఏక్ పేడ్ మా కే నామ్'. మరి మీరు కూడా మీ అమ్మ పేరుతో ఒక మొక్కని నాటి, ఆ మొక్కను అమ్మని చూసుకున్నట్టు జాగ్రత్తగా కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ విద్యార్థుల యొక్క తల్లులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం నుండి రాజంపేట మండల కేంద్రం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు గత రెండు నెలలుగా మండల కేంద్రం నుండి రామేశ్వర్ పల్లి గ్రామం వరకు నిలిచిపోవడంతో గ్రామస్తులతోపాటు ఇతర గ్రామాలకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని విషయాన్ని ఈనెల 4వ తేదీన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని రామేశ్వర్ పల్లి గ్రామస్తులు కలసి విన్నపించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత కాంట్రాక్టర్ కు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించడంతో బుధవారం సంబంధిత కాంట్రాక్టర్ బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, మాజీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార సంఘ డైరెక్టర్ నాగర్తి చంద్రారెడ్డి లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించినందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ అధ్యక్షుడు సందుగారి రవీందర్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, గ్రామ బిజెపి అధ్యక్షుడు విలాస్ రెడ్డి, మండల బిజెపి ఉపాధ్యక్షుడు పైల్ల శ్రీనివాస్ రెడ్డి గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పిన ఘనత కేంద్ర ప్రభుత్వం

## -కార్మికుల కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలి - దేశవ్యాప్త సమ్మె విజయవంతం కామారెడ్డి జిల్లాలో సక్సెస్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బుధవారం రోజున కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్యాలయం ముందు నుండి ఏఐటీయూసీ మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ ఆర్టీసీ డిపో అనంతరం నిజాం సాగర్ చౌరస్తా లో నిరసన తెలిపిన అనంతరం కమాన్ బ్రిడ్జి . స్టేషన్ రోడ్ మీదిగా పాత బస్టాండ్ ఇంద్ర గాంధీ చౌరస్తా భారీ ర్యాలీగా ఏఐటీయూసీ మరియు ఇతరకార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ గౌడ్ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ నర్సింగ్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము బ్యాంకింగ్ ఆర్టీసీ హాస్పిటల్స్ రవాణా ఎల్ఐసి రైల్వే రంగాలను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం అప్పజెప్పడం జరిగిందని అంబానీ ఆదానీలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వము ఇటు




రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందు వేసి కేంద్ర ప్రభుత్వంతో కలిసి కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పిన చరిత్ర బిజెపి కేంద్ర ప్రభుత్వం అని వారన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో సార్వత్ సమ్మెలో భాగంగా అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు ఉండాలని పిఎఫ్ ఈఎస్ఐ సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26 వేల వేతన వివరాన్ని సమాన పనికి సమాన వేతనం పని భద్రత. ఔట్సోర్సింగ్ కార్మికుల కాంట్రాక్ట్ కరణను నిలిపివేయాలి. 10 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు కొనసాగించాలి. రాష్ట్రంలో లేబర్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి . అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలి. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి. 44 చట్టాలను నాలుగు కోడులను కుదించిన వాటిని నాలుగు కోడులను రద్దు చేయాలి అని భారీ ర్యాలీ నిర్వహించి నిజాం సమాచార వస్తా మానవహారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు జిల్లా గౌరవ అధ్యక్షులు. ఎల్ దశరథ్ ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు వెంకట్ గౌడ్ మున్సిపల్ నాయకులు జిల్లా నాయకులు ఎం లక్ష్మణ్ నర్సింగరావు అయ్యాస్. సివిల్ సప్లై హమాలీ నాయకులు భీమయ్య కృష్ణ సాయిలు మహిపాల్ నర్సింలు శ్రీనివాస్ కే సాయిలు మున్సిపల్ నాయకులు రాజిరెడ్డి సాయి జి రాజు మధ్యాహ్న భోజనం నాయకురాలు రాజమణి రాజవ్వ శ్యామల కామారెడ్డి మున్సిపల్ కార్మికులు లక్ష్మి అంబిక హేమలత వెంకటలక్ష్మి స్వప్న నీలం. కే సాయిలు నారాయణ నాగరాజు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో సాత్విక సమ్మెలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోరీ

**సూర్య మోర్తాడ్**




మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళ వారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డా రు. తాళలను పగులగొట్టి వంట పాత్రలను ఎత్తుకెళ్లి పోయారు. ఇటీవలే ప్రభుత్వం అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా అన్ని రకాల వంట పాత్రలను అందించింది. ఇందులో గిన్నెలు, మూతలు, గరిటెలు, బకెట్లు, తదితర సామాగ్రిని దుండగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించిన ఉపాధ్యాయులు పోలీస్ స్టేషన్ తో పాటు గ్రామ పంచాయతీ కి ఫిర్యాదు చేసారు. వెంటనే సంఘటన స్తలానికి చేరుకున్న గ్రామపంచాయతీ సెక్రటరీ సైఫోద్దీన్ జరిగిన సంఘటనపై ఉపాధ్యాయ బృందంతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అంతేకాకుండా పోలీస్ అధికారులు సైతం సంఘటన స్థలంలో జరిగిన పరిస్థితులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. గత సంవత్సరం కూడ ఇదే పాఠశాలలో చోరీ జరిగిన విషయం విధితమే. పాఠశాల లో గాని పరిసర ప్రాంతాల్లో గాని సీసీ కెమెరాలు లేకపోవడంతో దొంగలు యదేచ్ఛగా దోపిడీకి పాల్పడినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పాఠశాల గ్రామ శివారులో ఉండడం, ప్రభుత్వ పరంగా వాచ్మెన్ ను నియమించకపోవడం, పాఠశాలకు భద్రత లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలకు తావిస్తోంది. పాఠశాల లోపలి ఆవరణలో విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల దొంగతనానికి పాల్పడుతున్న వారికి కలిసి వస్తోంది. రాత్రి వేళలో ఒంటి గంట వరకు మద్యం, గంజాయి, సేవించిన వారు విచ్చలవిడిగా బైకులపై తిరుగుతూన్నా పట్టించుకునేవారు లేక పరిస్థితులు దారుణంగా మారుతున్నాయి. దీనికి తోడు పాఠశాల సముదాయంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయకపోవడం వల్ల దొంగత నాలకు సునాయాసంగా మారిపోయింది. రాత్రి వేళలో పాఠశాల ఆవరణ మొత్తం చీకటిమయంగా ఉండడంతో అటువైపు ఎవరు చూసే ప్రసక్తి లేనందున దొంగతనాలకు యదేచ్ఛగా పాల్పడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు రాత్రి వేళలో తిరుగుతున్న వారిపై ద్రుష్టి పెట్టి ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# లేబర్ చట్టాలను రద్దు చేయాలని ఎమ్మార్వో కు వినతి

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీడీ కార్మిక నాయ కులు డిప్యూటీ ఎమ్మార్వో రోజా రెడ్డికి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తాము సమ్మెలో పాల్గొన్నట్లు, తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీడి కార్మిక సంఘ నాయకులు ఊరే రాజు, సిద్ధి రాములు, శంకర్, బల్ల బాబు, శివ సాగర్ బీడీ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం

## - కామారెడ్డిలో ర్యాలీ అనంతరం మున్సిపల్ ముందు బహిరంగ సభ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో CITU ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహిం చారు. ఈ సభకి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దాన్లో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని అన్నారు రానున్న రోజుల్లో కార్మికులను ఉద్యోగులను ప్రభుత్వా నికి యాజమాన్యానికి బానిసలుగా మార్చేందుకు ఈ కోడ్ లను తెచ్చారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు రోజు వారి పని దినం 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని అదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి రోజు పది గంటలు కార్మికులతో పని చేయించాలని చూస్తున్నారని పూర్తిగా కార్మికుల హక్కులు కాలరాయటమే అని అన్నారు. వెంటనే 8 గంటల పని దినాన్ని కార్మికులకు కొనసాగించాలని అదేవిధంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాంకింగ్ రైల్వేస్ ఎల్ఐసి లను కార్పొరేట్ శక్తులకు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ కె చంద్రశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు రాజనర్సు, దీవెన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబాయ్, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి రాజశ్రీ, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల నర్సు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కిష్ట గౌడ్, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం చంద్రమౌళి మెడికల్ రిప్స్ నాయకులు రవీంద్రాచారి ప్రేమ్ పెన్షనర్స్ అసోసియేషన్ విజయరామరాజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, భూభారతి అమలుపై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష


**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, భూభారతి అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ, త్వరితగతిన వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. పేద కుటుంబాలకు సొంత ఇంటిని కల్పించేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పథకం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలన్నారు. లబ్దిదారులు అందరు ఇంటి నిర్మాణం చేపట్టేలా తోడ్పాటును అందిస్తూ ప్రోత్సహించాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు ఇప్పిస్తూ, ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్తగా పేర్ల నమోదు, తొలగి ంపు కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మంజూరు చేయాలని సూచించారు. మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన రుసు ము కంటే అధికముగా వసూలు చేయకుండా చూడాలన్నారు. ఎవరైనా నిర్ణీత రుసుముకంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తే, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం..ఎస్ ఈ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా సర్కిల్ పరిధిలో సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని, పనులు ముమ్మరంగా జరుగుతున్నాయాని సూపెరింటెండింగ్ ఇంజనీర్ పేర్కొన్నారు . డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని. సమర్థవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు . మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు . పొడవాటి ఫీడర్లు ఉండవని , ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు . ఉన్న సబ్ స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు . నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి, ఈ నూతన సబ్ స్టేషన్ లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్ స్టేషన్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఇందులో SCADA అనుసంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని , రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని , విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**




ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యే విధంగా స్థానిక ఆసుపత్రిలో అన్ని వసతులు ఉన్నట్లు మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందు లు పంపిణీ చేశారు. అనంతరం వారికి ఆరోగ్య సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు దివ్య, ఆరోగ్య సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ గర్భిణీలు ఉన్నారు.